# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు

- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 395 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 25-3 -2025 | వెల : .రూ. 5.00




## హైకోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

- నాణ్యత లేదని పిటిషన్
- పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)
గ్రూప్-1 అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ వేశారు. మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు తెలిపారు. 18 రకాల సబ్జక్టులుంటే 12 సబ్జక్టుల నిపుణులతోనే దిద్దించారన్నారు. 3 భాషల్లో

-మిగతా 2 లో



## సహాయక చర్యలు కొనసాగించండి

**ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై ఫోకస్**

- అవసరమైతే కేంద్ర పర్మిషన్ తీసుకోండి..
- సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు
- సీఎస్‌ను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్

-మిగతా 2 లో



## ఎంపీల జీతాలు పెరిగినాయ్

- కనీసం నెలకు లక్ష పెంచిన కేంద్రం
- ఎంపీల పెన్షన్ కూడా భారీగా పెంపు

న్యూఢిల్లీ, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)
పార్లమెంటు సభ్యుల వేతనాలను భారీగా పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే రోజువారీ భత్యాలను, ఎంపిల పెన్షన్లు కూడా భారీగానే పెంచారు. ఈ మేరకు నోటిపికేసన్ విడుదలయ్యింది. ఇప్పటికే ఎంపిల జీతభత్యాలపై విమర్శలు వస్తున్నా మరోమారు జీతాలను పెంచడం విశేషం. ద్రవ్యోల్బణ సూచీ

-మిగతా 2 లో

## పల్లెల్లో పడకేసిన పాలన



- సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు
- పల్లెల దుస్థితిపై కేటీఆర్ మండిపాటు

హైదరాబాద్, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కాంగ్రెస్ పాలనలో పల్లెన్నీ పట్టించుకునే నాథుడే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు. అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే.. నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయని ధ్వజమెత్తారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. 12,754 గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసిందని ఆగ్రహం

-మిగతా 2 లో

## ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి



- ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా
- అసెంబ్లీలో గళమెత్తిన అక్బరుద్దీన్

హైదరాబాద్, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి..ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా అంటూ అసెంబ్లీలో అక్బరుద్దీన్ గళమెత్తారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న వేళ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సభలో తన ప్రత్యేక శైలిలో వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వాలు ఇచ్చే హామీలు, అవి అమలయ్యే విధానం, ప్రజలకు అందే ప్రయోజనాలను ఉద్దేశించి ఆయన నేరుగా ప్రభుత్వ తీరును ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీలో ప్రసంగిస్తున్న అక్బరుద్దీన్ ఓవైసీ, హైదరాబాద్‌లో ఉన్న ఇద్దరు ఫేకులు గురించి ఒక కథను వినిపించారు. ఈ కథ ప్రభుత్వాలు చేసే వాగ్దానాలను నమ్మే పరిస్థితి ఎంత అసాధారణంగా మారిందో చెప్పారు. ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు

-మిగతా 2 లో



## అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)
అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మను ఉంచుతూ..సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సీజేఐ సంజయ్ ఖన్నా,

-మిగతా 2 లో



## ఇచ్చిన వాగ్దానాలు అడిగితే నిర్బంధాలా..?

అరెస్టు చేసిన ఆశావర్కర్లను వెంటనే విడుదల చేయాలి

హైదరాబాద్, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)
అక్రమంగా అరెస్టు చేసిన ఆశా కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్‌చేశారు ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేయడమే వారు చేసిన నేరమా? వందల సంఖ్యలో పోలీసులను మోహరించి, బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలీసు స్టేషన్లకు తరలించడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఆశా సోదరీమణుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎందుకింత నిర్బంధం, ఎందుకింత నిరంకుశత్వం? ఇందిరమ్మ రాజ్యంలో

-మిగతా 2 లో



## కాంగ్రెస్ అగ్రనేతలతో తెలంగాణ నేతల భేటీ

- మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై చర్చ
- సీఎం రేవంత్, భట్టి తదితరుల రాక

న్యూఢిల్లీ, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తదితరులు భేటీ అయ్యారు. కాంగ్రెస్ ముఖ్య నేతలు ఢిల్లీలోని ఇందిరాభవన్‌లో ఆ పార్టీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. ఢిల్లీకి వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్

-మిగతా 2 లో



## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

- నెలాఖరు వరకు 25శాతం రాయితీతో అమలు
- త్వరలోనే భూముల విలువ పెంపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఎల్ఆర్ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు వందశాతం ఎల్ఆర్ఎస్ కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన మేర స్పందన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ స్కీమ్‌పై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు మార్చ్ 31 వరకు ఉందని..

-మిగతా 2 లో

# సహాయక చర్యలు కొనసాగించండి

(మొదటి తరువాయి)

సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు- ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

## అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

(మొదటి తరువాయి)

న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సూర్య కాంత్, ఓసీ ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. దీనికి మందు, జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. ఈనెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెలరేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలన మైంది. అగ్నిప్రమాదం జరిగి సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్భంగా స్టోర్‌రూమ్‌లో కాలిన నోట్ల కట్టలు కనిపించిన వీడియోను ఢిల్లీ పోలీసు కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ వీడియోతో సహా తన నివేదికను సీజేఐ సంజీవ్ ఖన్నాను అందజేశారు. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఈ సమాచారం ఉంచింది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు మూడు రాష్ట్రాల న్యాయమూర్తులతో కమిటీ-ని సీజేఐ నియమించారు. కాగా, తనకు కానీ, తన కుటు-ంబ సభ్యులకు కానీ ఈ నోట్ల కట్టలతో ఎలాంటి సంబంధం లేదని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు జరిగిన కుట్ర ఇదని జస్టిస్ వర్మ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఐ, కార్డులతోనే జరిపానని, తన స్టోర్‌రూమ్‌ను కేవలం చెత్తను ఉంచేందుకే వాడతామని తెలిపారు.

## ఇచ్చిన వాగ్దానాలు అడిగితే నిర్బంధాలా..?

(మొదటి తరువాయి)

మహిళలకు దక్కుతున్న గౌరవం ఇదేనా? హామీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాన్ని 15 నెలల్లోనే అన్ని వర్గాల ప్రజలు గుర్తించారన్నారు. కాంగ్రెస్ చేసిన నయ వంచనపై ఎక్కడికక్కడ నిలదీస్తున్నారని పేర్కొన్నారు. నిలదీత నుంచి తప్పించుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తూ తప్పించుకుంటుందని ఎద్దేవా చేశారు. గొంతెత్తిన వారిని అక్రమంగా అరెస్టులు చేస్తూ, అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్నది అని హరీశ్‌రావు తెలిపారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచింది, రెండు పూర్తి స్థాయి బడ్జెట్లను ప్రవేశపెట్టింది. ఇంకా ఎన్నాళ్లూ హామీలు అమలు చేయకుండా సాకులు చెబుతారు రేవంత్ రెడ్డి గారూ.. ఎన్నికల హామీ ప్రకారం, ఆశా వర్కర్ల వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ అగ్రనేతలతో తెలంగాణ నేతల భేటీ

(మొదటి తరువాయి)



ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఉన్నారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, కేబినెట్ విస్తరణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించించినట్లు సమాచారం. మరోవైపు, తెలంగాణలో అమలవుతున్న కార్యక్రమాల పైనా ఏఐసీసీ అధిష్ఠానంలోని పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, అమలు చేసినవి, పెండింగ్‌లో ఉన్నవాటిపై ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలుసతోంది. కాగ్రెంస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేస్తోందని వివరించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల పందేరంపై ఢిల్లీ పెద్దలకు వివరించినట్లు తెలుస్తోంది. ఏడాదికి పైగా ఈ అంశం పెండింగ్‌లో ఉంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిశాక ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే మీనాక్షి నటరాజన్ రాష్ట్ర వ్యవహారాలను ఆకళింపుచేసుకుని పెద్దలకు నివేదిక అందించారని అంటున్నారు.

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు



(మొదటి తరువాయి)

ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో భూవిలువలను పెంచబోతున్నామని తెలిపారు. త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ- సర్వేయర్‌ను నియమిస్తామని.. అలాగే లైసెన్డ్ సర్వేయర్‌లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్డ్ సర్వేయర్లు ఉన్నారని వీరికి శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తామన్నారు. సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని తేల్చి చెప్పారు. పాత దరఖాస్తులలో 13 లక్షల అప్లికేషన్లను గత ప్రభుత్వం తరస్కరించిందని దరఖాస్తు తిరస్కరణకు గురైనవారు అప్పిలేట్ ఆథారిటిలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని.. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. రూరల్ ఏరియాకు సంబందించి కేంద్రం ఇంకా ఎలాంటి క్లారిటీ- ఇవ్వలేదని పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపై మంత్రి పొంగులేటి స్పష్టత ఇచ్చారు. తనకు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి మధ్య ఎలాంటి సమస్య లేదని చెప్పారు. అనిరుధ్ రెడ్డితోనే కాకుండా ఇతర ఏ ఎమ్మెల్యేతో కూడా విభేదాలు లేవని వివరణ ఇచ్చారు.

## ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాల పెంపు

- ధాన్యం కొనుగోళ్లలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచుతాం..: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- నల్లగొండ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నల్లగొండ మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)

ధాన్యం కొనుగోళ్లలో నల్లగొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచుతామని, ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచుతామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాలభావి వద్ద పానగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ రబీలో జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, అవసరమైతే ధాన్యం రాకను బట్టి కేంద్రాలు పెంచుతామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలూ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యానికి ప్రోత్సాహం ఇవ్వడంలో భాగంగా 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, ఉగాది నుంచి హుజూర్‌నగర్‌లో రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని తెలిపారు

## హైకోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

(మొదటి తరువాయి)

పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని వెల్లడించారు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో రెండు భాషల పేపర్లు దిద్దించచారని.. దీంతో మూల్యాంకణంలో నాణ్యత కొరవడిందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గాను.. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ క్రమంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్లు తెలిపారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు.. టీ-జీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ వేయాలని టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-1 మెయిన్స్‌పై తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈనెలలోనే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలతో పాటు- గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్ 1 మెయిన్స్, గ్రూప్-2 రాత పరీక్షల మార్కులు విడుదలయ్యాయి. అలాగే మార్చి 14న గ్రూప్-3 ఫలితాలను కూడా విడుదల చేసింది. అలాగే గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇక 1,365 గ్రూప్-3 సర్వీస్‌ల పోస్టుల భర్తీ కోసం రాత పరీక్షలు నిర్వహించింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 రాత పరీక్షలు జరిగాయి. ఈనెల 14న గ్రూప్-3 ఫలితాలను టీ-జీపీఎస్సీ విడుదల చేసింది.

## ఎంపీల జీతాలు పెరిగినాయ్

(మొదటి తరువాయి)

ఆధారంగా ఎంపీల జీతాన్ని దాదాపు 24శాతం మేర పెంచారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే ప్రతి నెలా అందే వేతనాలు, పెన్షన్లను కూడా కేంద్రం పెంచింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ.లక్ష నుంచి రూ.1.24లక్షలకు పెరగనుంది. సిట్టింగ్ సభ్యుల రోజువారీ భత్యాన్ని రూ.2వేల నుంచి 2,500కు పెంచుతున్నట్లు అందులో పేర్కొంది. మాజీ పార్లమెంటు-సభ్యులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంచుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పెంచిన ఈ వేతనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపజేస్తున్నట్లు తెలిపింది. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకని ఈ పెంపును వర్తింప చేశారు. దీంతో ఖజానాపై భారీగానే భారం పడనుంది.

## పల్లెల్లో పడకేసిన పాలన

(మొదటి తరువాయి)



వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని.. దీంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఒకవైపు తాగునీరు, మరోవైపు విద్యుత్ కోతలు ప్రజలను వెంటాడుతున్నాయని అన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు.. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశు ధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే అదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు.. నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి




(మొదటి తరువాయి)

ఇస్తుంటాయి. అయితే, ఆ హామీలను నెరవేర్చడానికి అవసరమైన నిధులు లేవు. 'ఇది చేస్తాం, అది ఇస్తాం' అంటూ ప్రజలను విశ్వసింపజేసేలా హామీలు ఇస్తూ, ఆర్థిక భారం పెంచుకుంటే రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోతోందని ఆయన అన్నారు. కేవలం ప్రచార హామీలతో కాకుండా, నిజంగా అమలు చేయగలిగే విధంగా హామీలు ఇచ్చి, ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేను ఎవరినీ లక్ష్యంగా వ్యాఖ్యలు చేయడం లేదు, కానీ మధ్య తరగతి ప్రజలు నలిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు చాలా హామీలు ఇచ్చినా, ప్రయోజనం పొందే స్థాయిలో ప్రజలకు అందడం లేదు. ఈ వ్యాఖ్యల ద్వారా, ప్రభుత్వ విధానాలను పునఃసమీక్షించి, అసలు లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు పరిశీలనాత్మకంగా, ప్రజలకు నిజమైన ప్రయోజనం కలిగేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు.

-మిగతా

## తెలుగు పంచాంగం 25/3/2025 మంగళవారం



సూర్యోదయం - సూర్యాస్తమయం:
సూర్యోదయం: 6:19
సూర్యాస్తమయం: 6:24
తిథి:
కృష్ణ పక్ష ఏకాదశి - ఉదయం 8:49 నుండి మార్చి 26 ఉదయం 11:01 వరకు
నక్షత్రం:
శ్రవణం -ఉదయం 7:18 నుండి మార్చి 26 ఉదయం 9:39 వరకు
అశుభ సమయాలు (దోష కాలాలు):
రాహుకాలం: మధ్యాహ్నం 3:22 నుండి 4:52 వరకు
యమగండం: మధ్యాహ్నం 12:20 నుండి 1:50 వరకు
దుర్ముహూర్తం:
మధ్యాహ్నం 2:43 నుండి 3:31 వరకు
సాయంత్రం 4:46 నుండి 5:34 వరకు
వర్జ్యం: ఉదయం 10:22 నుండి మధ్యాహ్నం 12:09 వరకు
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు):
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:58 నుండి 12:47 వరకు
అమృతకాలం: రాత్రి 8:18 నుండి 10:04 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:41 నుండి 5:29 వరకు

# అక్రమ ఇసుక రవాణాపై మాడుగుల పోలీసుల దాడులు




**మాడుగుల, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాడుగుల మండలంలోని ఇర్విన్ గ్రామ శివారులో పోలీసులు తనిఖీ చేసిన సమయంలో అక్రమ ఇసుక రవాణా చేస్తూ కనిపించిన ట్రాక్టర్ మరియు జెసిబీని అదుపులోకి తీసుకున్నారు. వాగు ప్రాంతంలో చట్టవ్యతిరేకంగా ఇసుకను ట్రాక్టర్‌లో నింపి తరలిస్తుండగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే, ట్రాక్టర్ (టీఎస్07 హెచ్ వి5482) డ్రైవర్ కాసు జోజి రెడ్డి మరియు జెసిబీ (టీఎస్07జేఎఫ్7726) డ్రైవర్ కాసు నవీన్ రెడ్డి, ఇద్దరూ రెడ్డిపురం, ఇర్విన్ గ్రామస్థులు. వారు ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు పొందకుండానే వాగులో ఇసుకను ట్రాక్టర్‌లో లోడ్ చేస్తుండగా పోలీసులు గస్తీ నిర్వహణలో ఇది గుర్తించారు. ఈ అక్రమ చర్యలపై పోలీసులు వెంటనే స్పందించి, ట్రాక్టర్ మరియు జెసిబీతో పాటు డ్రైవర్లను మాడుగుల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

# ఉమ్మడి పాలమూరు జిల్లాకు విమానాశ్రయం కోసం కేంద్రానికి నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి విజ్ఞప్తి




**న్యూఢిల్లీ, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి సంబంధించిన అభ్యర్థనను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈరోజు దేశ విమానయాన శాఖ మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడు ను కలిసిన ఆయన, మహబూబ్‌నగర్ జిల్లాలో విమానాశ్రయం అవసరాన్ని వివరించారు. ఎన్నికల తర్వాత అభివృద్ధి ప్రాధాన్యతగా పెట్టుకున్న ఎంపీ మల్లు రవి, ప్రజల ప్రయాణ సౌకర్యం కోసం విమానాశ్రయం నిర్మాణాన్ని వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఆసక్తి చూపినట్టు సమాచారం. ఈ అభ్యర్థన అమలవుతే, మహబూబ్‌నగర్ పరిధిలోని ప్రజలకు విమాన ప్రయాణాలు మరింత సులభతరం కావడంతో పాటు వ్యాపార, పర్యాటక రంగాలు వేగంగా అభివృద్ధి చెందనున్నాయి.

# ఎర్రోళ్ల రాఘవేందర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**కడ్తాల్, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రంలోని ప్రజాచౌక్ వద్ద వివేకానందా యూత్ అసోసియేషన్ మరియు తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో చలివేంద్రం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ మరియు లంబాడా హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ హాజరై, చలివేంద్రాన్ని ప్రారంభించారు. దశరథ్ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ సమాజానికి ఎంతో అవసరమైన నాయకుడు అని ప్రశంసించారు. ప్రజలతో మమేకమై ఉండే రాఘవేందర్ సేవలు భావితరాలకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, డీసీసీబీ చైర్మన్ గంప వెంకటేష్ గుప్త, జహంగీర్ బాబా, లయక్ అలీ, రావుల కుమార్ గౌడ్, పోతుగంటి అశోక్, హైతరాజు శివకుమార్, సందీప్ రెడ్డి, కుంభం గోపికృష్ణ, చెన్నమోని కృష్ణ, కోనేటి జంగయ్య, కంటేకర్ వెంకటేష్, దుద్దు నాగరాజు, కనుగుల గణేష్, నర్లకంటి చంద్రశేఖర్, కావలి కుమార్, క్యామ మహేష్, కొప్పు కృష్ణ, వోగ్గు మహేష్, రామకృష్ణతో పాటు యువజన సంఘ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పదునైన ఎండల సమయంలో ప్రజల దాహాన్ని తీర్చేందుకు ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం, సమాజానికి సేవ చేయడంలో కీలక భాగం అవుతుందని ప్రజలందరూ హర్షించారు. ఇది మరింత మంచి సంఘటనా భావాలను ప్రోత్సహిస్తూ, సమాజంలో ఐక్యతకు దోహదపడే వేదికగా నిలిచింది.

# ఘనంగా రంగనాయక స్వామివారి కళ్యాణం



**మాడ్గుల, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాడ్గుల మండలం కుభ్యాతాండ గ్రామపంచాయతీ పరిధిలో రంగనాయక స్వామివారి కళ్యాణం బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి అనుగ్రహం కోసం గ్రామస్తులు భక్తి భావంతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా రంగనాయక స్వామివారి కొబ్బరికాయల వేలంపాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేలంపాటలో నర్సంపల్లి గ్రామపంచాయతీకి చెందిన మాడ్గుల మండల బీజేపీ అధ్యక్షుడు నల్లకాసు పెద్దయ్య యాదవ్ అత్యధికంగా రూ. 30,000 లను ప్రకటించి వేలం సాధించారు. ఈ అద్భుత ఘట్టం ఆలయ ఉత్సవాలకు మరింత శోభను చేకూర్చింది. ఈ వేడుకలకు పూజారి సింహాచారి, అందుగుల మాజీ ఎంపీటీసీ నిరంజన్, మాడ్గుల గిరిజన మోర్చా అధ్యక్షుడు నేనావత్ మంగ్తా నాయక్, కుభ్యాతాండ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్, పదిర వెంకటరెడ్డి తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా తమ సమస్యలను చెప్పుకోవచ్చు

**-వాటిని చట్ట ప్రకారం పరిశీలించి పరిష్కరిస్తాం**
**-జిల్లా ఎస్పీ రావుల గరీధర్**



**వనపర్తి,మార్చి24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రజలు తమ సమస్యలను మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా పోలీసులకు చెప్పాలని చట్ట ప్రకారం పరిశీలించి వారికి న్యాయం చేస్తామని ఇలా ఎస్పి శ్రీ రావుల గిరిధర్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం,పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 04 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్సైలకు సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 04 ఫిర్యాదులు వచ్చాయని అందులో 02,భూ ఫిర్యాదులు 01, పరస్పర గొడవలు ఫిర్యాదులు 01- భార్య భర్తలు ఫిర్యాదు లు ఉన్నాయన్నారు.

# నేడు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా




**కల్వకుర్తి, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా నేడు ఘనంగా ప్రారంభం కానుంది. టాస్క్ సివోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం, యువతకు ఉద్యోగాలందించడమే కాకుండా వారి జీవితాలను మార్చే అవకాశాన్ని కల్పించనుంది. ఈ జాబ్ మేళా ఉదయం 9:30 గంటల నుంచి కల్వకుర్తి పట్టణంలోని సికేఆర్ ఫంక్షన్ హాల్, హైదారాబాద్ రోడ్డు వద్ద ప్రారంభమవుతుంది. యువత తమ ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవడంలో ముందడుగు వేసేందుకు ఈ కార్యక్రమం మలుపు తిప్పే అవకాశంగా ఉండనుంది. కార్యక్రమ నిర్వాహకులు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు విజ్ఞప్తి చేస్తూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ కెరీర్‌ను సరికొత్త దిశగా తీసుకెళ్లాలని సూచిస్తున్నారు. ఈ మెగా జాబ్ మేళా ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు అందించి, వారు తమ లక్ష్యాలను చేరుకునే మార్గానికి దోహదం చేయడం లక్ష్యంగా ఉంది. ఈ చారిత్రాత్మక మేళా, యువతకు కొత్త జీవన సాకారానికి దోహదం చేస్తూ, వారి జీవితాల్లో చైతన్యం నింపడం కోసం ఐక్యత ఫౌండేషన్ ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తోంది. యువత ఈ అరుదైన అవకాశాన్ని చేజిక్కించుకొని తమ విజయవంతమైన భవిష్యత్తుకు నాంది పలుకుతారని ఆశిస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం



**రంగారెడ్డి, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 56 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజలు అందజేసిన వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో నిలిపి ఉంచకుండా సమయానుసారం పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు. అందిన ఫిర్యాదుల్లో రెవెన్యూ శాఖకు 25, ఇతర శాఖలకు 31 ఉంటాయి. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులతో సమావేశమయ్యారు. పదవ తరగతి పరీక్షలు పూర్తైన అనంతరం హాస్టల్స్, సంక్షేమ వసతిగృహాల్లో ఉండే విద్యార్థులను జాగ్రత్తగా వారి ఇళ్లకు పంపించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ మరియు ఇంటర్మీడియట్ అధికారులను సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని పీడీ హౌసింగ్‌ను ఆదేశించారు. అలాగే, గ్రామాలు మరియు మున్సిపాలిటీల పరిధిలో తాగునీటి కొరత తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని డీపీఓ, మున్సిపల్ కమిషనర్లు మరియు మిషన్ భగీరథ అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల తహసీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం మరింత కీలకంగా నిలుస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# అకాల వర్షాలకు రైతులకు పంట నష్టం





**-గ్రామాల్లో పర్యటన సహాయ వ్యవసాయ సంచాలకులు శోభారాణి**

**మాడుగుల, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాడుగుల మండలంలోని గ్రామాల్లో అధిక వర్షాలు మరియు వడగాలుల ప్రభావంతో నేలకొరిగిన పంటలను పరిశీలించడానికి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శోభారాణి పర్యటన చేపట్టారు. ఆమె బ్రాహ్మణపల్లిలో మొక్కజొన్న పంటలను పరిశీలించి, పంటల నష్టంపై వివరాలను సేకరించారు. నాగిళ్ల, ఇర్విన్, బ్రాహ్మణపల్లి, అన్నె బోయినపల్లి గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల పొలాలను సందర్శించి, పంటల నష్టాన్ని అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ, క్షేత్ర సందర్శన నివేదిక సిద్ధం చేసిన అనంతరం, నష్టంపై పూర్తి వివరాలను అందిస్తామని తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం 350 ఎకరాల విస్తీర్ణంలో 165 మంది రైతులకు పంటల నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీమతి డి. అరుణకుమారి, విస్తరణ అధికారులు రాజేష్ నాయక్, ప్రియాంక ఘోష్, నవ్య, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.
మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**-జిల్లా కలెక్టర్కి వినతి పత్రం సమర్పించిన మాజీ సర్పంచులు**





**కొత్తకోట,మార్చి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కొత్తకోట మండల సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో తాము చేసిన పనులకు పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని కొత్తకోట చౌరస్తా అయ్యప్ప విగ్రహం వద్ద నిరసన తెలిపారు.అనంతరం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభిని కలసి వినతి పత్రం సమర్పించగా సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాసులు నాయకత్వం వహించగా.వనపర్తి జిల్లా జడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ,మాజీ జడ్పిటీసిపొగాకువిశ్వశ్వర్,మాజీ సీడిసి చైర్మన్ బీసం చెన్నకేశవ రెడ్డి, పూర్వ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎద్దుల నగేష్, ,బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు అయ్యన్న,ఉమ్మడి జిల్లాలబి ఆర్ ఎస్ అధికార ప్రతినిధి గాడిలా ప్రశాంత్,విద్యార్థి విభాగం నాయకులు శ్రీనుజీ, మండల యూత్ అధ్యక్షులు పసుపుల నెహ్రూ,మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ లాలూ,బిఆర్ ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి వికాస్ లు పాల్గొని సర్పంచుల నిరసనకు సంఘీభావం తెలిపి..వనపర్తి జిల్లా కలెక్టర్ ని కలసి పెండింగ్ బిల్లులు రాక మాజీ సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలిపారు.గ్రామ పంచాయతీల సర్పంచులతో పాటు..కొత్తగా ఏర్పాటైన చిన్న చిన్న గ్రామ పంచాయతీలకు. తాండాల గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున పెండింగ్ బిల్లులు వచ్చేది ఉందని..పనులు చేయడానికి తెచ్చిన అప్పులకు వడ్డీలు చెలించలేక సతమతమవుతున్నారని..ఆ బిల్లులు రాకపోతే వారికి ఆత్మహత్యలే శరణ్యమని..ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి వెంటనే బిల్లులు చెల్లించి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్కితెలుపగాసానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీలకతీంగా సర్పంచులు పాల్గొని తమ నిరసన తెలిపారు.

## అక్రిడేషన్లు మరో 3నెలలు పొడిగింపు



**హైదరాబాద్, మార్చి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో మూడు నెలల పాటు పొడిగించారు. ఈ మేరకు సమాచారశృాఖ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 30వ తేదీతో ముగియనున్న అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని జూన్ 30వ తేదీ వరకు పొడిగించారు. అక్రిడేషన్ కార్డుల గడువును పొడిగించడం ఇది నాలుగోసారి. ఇప్పటికే అక్రిడేషన్ల పరిమితి, విధివిధానాలపై ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఓ నివేదిక సమర్పించారు.

## నెమలిగుట్ట తండా ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి జూపల్లి భాస్కరరావు విరాళం



**చారకొండ, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్**
: చారకొండ మండల పరిధిలో నెమలిగుట్ట తండాలో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం చేసిన ఆధ్యాత్మిక ప్రయత్నానికి ఎంతో ప్రోత్సాహం లభించింది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు హైదరాబాద్‌లోని వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు నివాసానికి మర్యాదపూర్వకంగా వెళ్లి, దేవస్థాన నిర్మాణం గురించి వివరించారు. జూపల్లి భాస్కరరావు దేవాలయ కమిటీ సభ్యులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందుతాయని హామీ ఇచ్చారు. అలాగే, దేవాలయ నిర్మాణం కోసం 1,10,116 రూపాయల ఆర్థిక సహాయాన్ని విరాళంగా ఇచ్చి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. దేవాలయ కమిటీ సభ్యులు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ ప్రజలు, దేవాలయ కమిటీ సభ్యులు, మరియు ఇతర ప్రముఖులు పాల్గొని, ఈ ఆధ్యాత్మిక ప్రయత్నాన్ని అభినందించారు.

## విపనగండ్ల మండలంలో కల్వరాల రైతులకు ఆర్థిక సహాయం




**విపనగండ్ల, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
విపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో గతంలో ప్రభుత్వం ద్వారా డిడి కట్టిన 33 మంది రైతులకు మంజూరైన 25 స్ప్రింక్లర్ల పైపులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యాచరణ రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు చేపట్టబడింది. నాగర్ కర్నూలు జిల్లా పర్యటనశాఖ అధికారి కల్వరాల నరసింహ, ఆర్టికల్చర్ అధికారి కృష్ణ లబ్ధిదారులైన రైతులకు ఈ పైపులు అందజేశారు. ఈ ఆర్థిక సహకారం, రైతుల సాగు అవసరాలను తీర్చడంలో కీలకంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఏబీటీ కంపెనీ ఉద్యోగి అంజి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత దయాకర్, మండల రాముడు, ఈలకత్తి ఆంజనేయులు, దేరంగుల ఆంజనేయులు, బత్తుల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**-మహాత్మా గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాల రాజ్యాంగ విలువలు కాపాడుతాం**
**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేందర్ ప్రసాద్ యాదవ్**




**వనపర్తి,మార్చి 24 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాల రాజ్యాంగ విలువలను కాపాడడానికి పాదయాత్ర చేపడతామని వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు . సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాక సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి వనపర్తి జిల్లా ఇంచార్జ్ శ్రీ ఇర్షాద్ అహ్మద్ నాసిర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నజిల్లా ఇంచార్జ్ శ్రీ ఇర్షద్ అహ్మద్ నాసిర్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర, మహాత్మా గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలు రాజ్యాంగ విలువలను కాపాడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. ఏడాది పాటు ప్రతి గ్రామానికి సందర్శించేలా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ప్రతిరోజు ఉదయం రెండు గ్రామాలు సాయంత్రం రెండు గ్రామాలు పాదయాత్ర చేపట్టి రాజ్యాంగ విలువలను ప్రజలకు వివరించాలనీ సూచించామన్నారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుందనీ, గత 10 ఏళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నదనీ, రాజ్యాంగ ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి ప్రజాస్వామాస్ఫూర్తిని కాలరాస్తుందని దేశ ప్రజలకు సమాన హక్కులు సమ న్యాయం కల్పించాలన్న పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తున్న నేటి బిజెపి పాలకుల తీరు అక్షయపనీయంగా ఉందన్నారు. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాల రాస్తూ కట్టు, బొట్టు, తిండి, పూజ అన్నిటి పైన అక్షాంలు ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారనీ, ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పైన ఉన్నదనీ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, జిల్లా కార్యదర్శి మొగిలి సత్య రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్,జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, వనపర్తి టౌన్ అధ్యక్షులు చిర్ల చందర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్, ఎస్టీ సెల్ స్టేట్ సెక్రెటరీ దేవిజా నాయక్ కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దివాకర్ యాదవ్, జిల్లా ఎన్ ఎస్ సి ఐ అధ్యక్షులు రోహిత్, జిల్లా సేవదళ్ జానకి రాములు, వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక సేవలో ఉప్పల వెంకటయ్య గుప్త

**-250 మంది భక్తులను తిరుపతి తరలింపు**
**-సొంత ఖర్చులతో తిరుమల పంపించిన వైనం**



**నందిగామ, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మానవత్వం పరిమళించి.. మనిషి మహనీయుడయ్యారు. మానవసేవయే...మాధవసేవగా ఎంచుకొని, ఆధ్యాత్మిక చింతనతో తన సొంత ఖర్చులు వెచ్చించి సుమారు 250 మంది భక్తులను తిరుమల దైవదర్శనార్థం పంపించి పునీతులయ్యారు నందిగామ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఉప్పల వెంకటయ్య గుప్తపద్మ దంపతులు. ఎంతోమంది నిరుపేదలు డబ్బులు లేక కలియుగ అవతార పురుషుడు ఏడుకొండలస్వామి దైవ దర్శనానికి వెళ్లలేక .. తిరుమలేశుని కల్లారా చూడని వారు ఎంతో మంది ఉన్నారు. అమ్మయ్య.. దేవుని దర్శన భాగ్యం మనకు లభించింది. ఇక చాలు ఇతరుల గురించి మనకెందుకులే అనే వారు చాలామంది ఉన్న ఈ రోజుల్లో.. అందుకు భిన్నంగా అందరూ బాగుండాలి.. అందులో నేనుండాలి అనే సంకల్ప సిద్ధితో గత 25 ఏళ్లుగా నియోజకవర్గంలో ఉన్న నిరుపేదలతో పాటు చేవెళ్ల, వికారాబాద్, తాండూర్ వంటి ప్రదేశంలో ఉన్న నిరుపేదలను సొంత ఖర్చులతో రైలు టికెట్లు, తిరుమల దర్శనం టికెట్లు బుక్ చేసిపంపించడం నిజంగా గర్వించదగినదే.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# బీసీలకు-లక్ష 30 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి

**-జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు నిరంజన్ గౌడ్**




**కల్వకుర్తి, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి పట్టణ బిజెపి కార్యాలయంలో పత్రికా సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం చేసింది తెలంగాణ రాష్ట్రంలో బీసీలు 56 శాతం ఉన్నారని చెప్పి మూడు లక్షల కోట్ల పైగా విడుదల చేసిన బడ్జెట్లో కేవలం 11 వేల కోట్లు ఇవ్వడం దారుణమని అన్నారు ఈ రాష్ట్రంలో బీసీలు 56 శాతం ఉన్నప్పుడు బడ్జెట్లో వారికి 1,50,000 కోట్ల పైగా కేటాయించాల్సింది పోయి కేవలం 3.6 శాతం బడ్జెట్ ని బీసీలకు కేటాయించడం ద్వారా బీసీల మీద ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న కపట ప్రేమ మరొకసారి బయటపడింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు నేను గొప్ప చేశానని చెప్పుకుంటూ మాటల కోతలే తప్ప చేతలు లేవని మరోసారి తేటతెలమైంది అని అన్నారు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పారు కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్లో బీసీలకు మీరు చెప్పిన ప్రకారం 42 శాతం అంటే లక్ష 30 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు లేకపోతే మేము పోరాటం ద్వారా బీసీలకు అండగా నిలబడతామని హెచ్చరించారు, బీసీలకు మీరు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్ని అసెంబ్లీలో తూతు మంత్రంగా బిల్ ఆమోదం చేసి కేంద్ర ప్రభుత్వం పైకి నెట్టడం అనేది మీరు చేతులు దులుపుకున్నట్టుగా మాకు అర్థమవుతుంది మీ ప్రభుత్వంపై చిత్తశుద్ధి ఉంటే ప్రత్యేకమైన ఆర్డినెన్స్ తీసుకువచ్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాంరాబోయే స్థానిక ఎలక్షన్లో బీసీలు అంతా ఏకమై కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఓటు కూడా రాకుండా బిసి సంఘాలు అన్నీ కూడా తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, మాజీ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ చందు ముదిరాజ్, బీజేవైఎం జిల్లాజనరల్ సెక్రటరీ ధన్నోజు నరేష్ చారి, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ మాయని రాజశేఖర్, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరి శ్రీధర్, నాయకులు పుట్ట చంద్రశేఖర్, నాప శివ, అరవింద్ రెడ్డి, చింటూ, చారి, తదితరులు పాల్గొన్నారు.


# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ బోడుప్పల్ బ్రాంచ్, దిల్సుఖ్నగర్ బ్రాంచ్ ల లో ప్రత్యేకంగా నిర్వహించిన పదవ తరగతి ఇంగ్లీష్ బోర్డు ప్రశ్నపత్ర పరీక్ష




**హైదరాబాద్, బోడుప్పల్, మార్చ్ 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచేందుకు మరో వినూత్న కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. మార్చి 24, 2025 న బోడుప్పల్ బ్రాంచ్‌లో 5వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులందరికీ పదవ తరగతి ఇంగ్లీష్ బోర్డు ప్రశ్నపత్ర పరీక్షను నిర్వహించడం జరిగింది. ఈ ప్రత్యేక కార్యక్రమం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడం, వారికి బోర్డు స్థాయి పరీక్షా అనుభవాన్ని అందించడం, వారి సామర్థ్యాలను పరీక్షించడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ పరీక్ష ప్రత్యేకత ఏమిటంటే, తల్లిదండ్రులను పర్యవేక్షకులుగా ఆహ్వానించడం ద్వారా విద్యార్థుల ప్రగతిని ప్రత్యక్షంగా చూసే అవకాశాన్ని కల్పించడమే కాకుండా, పాఠశాల – తల్లిదండ్రుల బంధాన్ని మరింత బలపరిచే విధంగా కొనసాగించడమే. పరీక్ష నిర్వహణ సమయమంతా క్రమశిక్షణతో కూడిన సుదీర్ఘ పాఠశాల వాతావరణాన్ని తల్లిదండ్రులు స్వయంగా అనుభవించి, తమ పిల్లలు ఎంత ప్రతిభావంతులుగా, బాధ్యతాయుతంగా పరీక్ష రాస్తున్నారో చూసి గర్వించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ అధినేత, విద్యారత్న, తెలంగాణ గ్రీన్ అంబాసిడర్ డాక్టర్ లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ "విద్యార్థులకు మంచి విద్యను అందించడం మా ప్రధాన లక్ష్యం. ఈ రకమైన ప్రయోగాత్మక చర్యలు విద్యార్థులకు నెమ్మదిగా, కానీ స్థిరంగా మెరుగుపడే అవకాశం కల్పిస్తాయి. ప్రతిభావంతమైన యువ మేధావులను పెంపొందించడానికి లోటస్ ల్యాప్ స్కూల్స్ ఎల్లప్పుడూ ముందుంటాయి" అని పేర్కొన్నారు. పరీక్ష అనంతరం విద్యార్థుల స్పందన చూస్తే, వారు ఎంతో ఉత్సాహంగా, 80 శాతం మార్కుల వరకు సాధించగలమనే నమ్మకంతో ముందుకు సాగుతున్నారు. ఇలాంటి పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు తమ ప్రామాణికతను మెరుగుపరచుకునే అవకాశం లభించడమే కాకుండా, భవిష్యత్తులో అధిక స్థాయి పరీక్షలకు ధైర్యంగా సిద్ధం కావడంలో సహాయపడుతుంది. వైస్ ప్రిన్సిపాళ్లు శ్రీ మాధవ్ సంగ్వి మరియు శ్రీమతి నాగర్ లక్ష్మి మాట్లాడుతూ, "లోటస్ ల్యాప్ విద్యా వ్యవస్థ భవిష్యత్తు తరాల విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తోంది. బోర్డు స్థాయి ప్రశ్నపత్రాలను ముందుగానే రాయడం ద్వారా విద్యార్థులు పరీక్షా భయాన్ని దాటి, మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలుగుతున్నారు. మా విద్యార్థుల సాహసం, కృషి, నిబద్ధత అన్నీ కలిపి, వీరు తమ లక్ష్యాలను చేరుకోవడంలో కీలక భూమిక పోషిస్తున్నాయి" అని వెల్లడించారు. ఈ కార్యక్రమం మరోసారి తల్లిదండ్రుల పాత్ర ఎంత ముఖ్యమైనదో తెలియజేసింది. తల్లిదండ్రులు స్వయంగా పరీక్షా హాల్‌లో పర్యవేక్షకులుగా వ్యవహరించడం ద్వారా, తమ పిల్లలు ఎలా అభివృద్ధి చెందుతున్నారు, ఎంతకష్టం చేస్తున్నారు అనేది నేరుగా గమనించగలిగారు. ఇలాంటి వినూత్న కార్యక్రమాలతో లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడంలో ముందంజలో ఉంది. భవిష్యత్తులో మరిన్ని సృజనాత్మక మరియు ప్రయోగాత్మక విద్యా విధానాలను అందించేందుకు పాఠశాల శ్రేణులు కృషి చేస్తూనే ఉంటాయి.

# బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన అడ్వకేట్ కందూరి మనోహర్ రెడ్డిని సన్మానించిన

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



**షాద్ నగర్, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)** షాద్నగర్ నియోజకవర్గం నుండి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన కందూరి మనోహర్ రెడ్డిని వారి స్వగృహంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి. నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసి బూత్ స్థాయిలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోహన్ సింగ్, ఇస్నాతి శ్రీనివాస్, కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, సుధాకర్ అప్ప, బాల్ రెడ్డి, కుడుముల బాలరాజ్, రంగన్న గౌడ్, పులిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు



**వెల్దండ, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)** వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల మరియు ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల మూడో రోజు ప్రశాంతంగా పూర్తి అయింది. విద్యార్థులు నిశ్శబ్ద వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని విధాలుగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ రోజు పరీక్షలు స్కాడ్ బృందం పర్యవేక్షణలో నిర్వహించబడింది. విద్యార్థుల పరీక్షల పనితీరును పరిశీలించి, తగు సూచనలు అందించారు. అదేవిధంగా, స్థానిక సీఐ విష్ణువర్ధన్ రెడ్డి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు నిరాటంకంగా పరీక్షలు రాయడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు.

# ప్రభుత్వ టెండర్లను 100 శాతం తెలంగాణా ప్రాంత ఎంటర్ప్రెనర్స్ లకు మాత్రమే అవకాశం ఇవ్వాలి...

**ఎంఎస్ఎంఈ ఆగ్రో మిషనరీ మ్యానుఫ్యాక్చరర్స్ వడ్డేపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో జెడి, అగ్రికల్చర్ కలిసి విజ్ఞప్తి...**



**హైదరాబాద్, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఎంఎస్ ఎంఈ (మీడియం స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఎంటర్ప్రెనర్) అన్ని జిల్లాల నుండి ఎంఎస్ ఎంఈ ఆగ్రో మిషనరీ మ్యానుఫ్యాక్చరర్స్ వడ్డేపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర రైతు హక్కుల సంరక్షణ సమితి అధ్యక్షుల ద్వారా జెడి మరియు ఏడీ అగ్రికల్చర్ లను కలిసి తెలంగాణ ఎంఎస్ ఎంఈ లకు ప్రభుత్వ టెండర్లను 100 శాతం తెలంగాణా ప్రాంత ఎంటర్ప్రెనర్స్ లకు మాత్రమే అవకాశం ఇవ్వాలని ఇతర రాష్ట్రాల టెండర్లు లను తిరస్కరించాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ రాష్ట్ర రైతుల హక్కుల సంరక్షణ సమితి కమిటి చైర్మన్ వడ్డేపల్లి రామకృష్ణ మాట్లాడుతూ టెండర్ అర్హతకు 2 కోట్ల రూపాయలు టర్నోవర్ నిబంధనను తీవ్రంగా వ్యతిరేఖించారు. అదే విధంగా చిన్న వ్యవసాయ యంత్ర పరికరాలకు అగ్రికల్చర్ యూనివర్సిటీ ద్వారా టెస్ట్ సర్టిఫికెట్ నిబంధనను కూడా తొలిగించాలని ద్వారా దరఖాస్తు అడ్వకేట్ రుసుము 29,500 రూపాయలు అన్యాయం అని ఇది తిరిగి రానిదని ఆదేరకంగా అగ్రికల్చర్ టెండర్ ధర 5900 రూపాయలు నిర్ణయించడం చాలా ఎక్కువ అని, తక్షణం జరిపిన టెండర్లను ఫైనలైజ్ క్రమాన్ని నిలిపివేసి కేవలం తెలంగాణ ఎంఎస్ ఎంఈ రిజిస్టర్ కంపెనీ లకు మాత్రమే వ్యవసాయ యంత్ర పరికరాలు సబ్సిడీలపై రైతులకు ఇచ్చే విధంగా యంత్ర పరికరాలు తెలంగాణ ప్రాంత ఎంఎస్ ఎంఈ ల కంపెనీలకు మాత్రమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎంఎస్ ఎంఈ ల తరపున ఒక వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. కేవలం అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఏ కాకుండా అన్ని కమిషనర్లకు కావాల్సినటువంటి యంత్ర పరికరములు పనిముట్లను తెలంగాణ రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈలకు మాత్రమే ఇవ్వాలని అలా కాకుండా ఇతర రాష్ట్ర టెండరుదారులకు అవకాశం ఇచ్చినట్టయితే తగిన మూల్యం అధికారులు చెల్లించుకోవాలసి వస్తుందని హెచ్చరించారు రాష్ట్రంలోని అన్ని ఎంఎస్ ఎంఈ సంఘటితపరిచి తమ హక్కులను సాధించుకోవడానికి మా తెలంగాణ రైతుల వినియోగదారులకి కావలసిన ఆగ్రో ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ ఇరిగేషన్ పనిముట్లు మరియు యంత్ర పరికరాలు తెలంగాణలోని అన్ని డిపార్ట్మెంట్లు ఫాలో కావాలని త్వరలో ఎంఎంఎస్ ఎంఈ ఈ ఇండస్ట్రీస్ లు ఒక కార్యాచరణగా సంఘటితమై అమలుపరుచుటకు మూకుమ్మడిగా పై డిమాండ్లు సాధించుటకు సంఘటితమవుతున్నాము. ఈ కార్యక్రమానికి జలంధ్ర చారి, మహబూబాబాద్ జిల్లా వీరయ్య వికారాబాద్ జిల్లా ప్రతాప్ రెడ్డి జోగిపేట. కమ్మర్ జోగిపేట, ముకేష్ మెట్పల్లి. కాజా ఇంజనీరింగ్ వర్క్స్, మణికంఠ ఇంజనీరింగ్ వర్క్స్ కోరుట్ల సత్యనారాయణ ఇంజనీరింగ్ వర్క్స్ ఘట్కేసర్ వెంకటేశ్వర ఇంజనీరింగ్ వర్క్స్ మిర్యాలగూడ సుదర్శన్ ఇంజనీరింగ్ వర్క్స్ గద్వాల శ్రీరామ ఇంజనీరింగ్ వర్క్స్ నార్కట్పల్లి శ్రీ లక్ష్మీనరసింహ ఇంజనీరింగ్ వర్క్స్, నల్గొండ రవిచంద్ర వెల్డింగ్ వర్క్స్ జగిత్యాల నవీన్ రావు శ్రీధర్ శివ తదితరులు తదితరులు ఎంఎస్ ఎంఈ కంపెనీల యజమానులు హాజరైనారు.

# నాగర్ కర్నూల్ పట్టణంలో ఎస్ఎఫ్ఐ మహాసభలు

**– విద్యారంగ సమస్యలపై చర్చ**



**నాగర్ కర్నూల్ , మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ హాజరై, నూతన జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎండి సయ్యద్ జిల్లా అధ్యక్షుడిగా, శివకుమార్ జమాలుద్దీన్ ఉపాధ్యక్షులుగా, ఎం తారా సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జస్వంత్ హయ కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. మొత్తం 17 మంది సభ్యులతో జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు మాట్లాడుతూ, జిల్లాలో విద్యారంగ సమస్యలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వారు నూతన యూనివర్సిటీ ఏర్పాటు, శిథిలావస్థలో ఉన్న జూనియర్ కళాశాల నిర్మాణం, అద్దె భవనంలో కొనసాగుతున్న గురుకుల హాస్టల్ నిర్మాణం, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ మరియు లెక్చరర్ పోస్టుల భర్తీ, పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ మెస్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీల పరిష్కారం వంటి అంశాలను ప్రస్తావించారు. అదేవిధంగా, ప్రతి విద్యాసంస్థలో క్రీడామైదానాలు ఏర్పాటు చేయడం, ఫిజికల్ డైరెక్టర్ల నియామకం, ఆశ్రమ పాఠశాలలో మెను అమలు, ఐటిడిఏ రెగ్యులర్ పి.ఓ. నియామకం, కొత్త మండలాల్లో జూనియర్ కళాశాలల ఏర్పాటు, కేజీబీవీ సమస్యల పరిష్కారం, అగ్రికల్చర్ కళాశాలల కొనసాగింపు, మెడికల్ కాలేజీలో పూర్తిస్థాయి సిబ్బంది నియామకం వంటి అంశాలను ప్రాధాన్యతగా పేర్కొన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, విద్యారంగంపై సరైన అవగాహన లేకపోవడం వల్ల విద్యారంగం తీవ్రంగా ప్రభావితమైందని వారు విమర్శించారు. భవిష్యత్తులో సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థులను సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# దోబీ ఘాట్ స్థలంలో పార్కు ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్



**కుత్బుల్లాపూర్, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్, భగత్ సింగ్ నగర్‌లో సర్వే నెంబర్ 148 పరిధిలో ఉన్న దోబీ ఘాట్ (మొగుళ్ళకుంట) ఎఫ్.టి.ఎల్ & బఫర్ జోన్ ప్రాంతం అక్రమంగా ఆక్రమించబడినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గత సంవత్సరం నవంబర్ నుండి దాదాపు 2,000 గజాల స్థలంలో కాంగ్రెస్ మరియు టీఆర్ఎస్ నాయకుల సహకారంతో కొనుగోలు/అమ్మకాలు జరగడం, అలాగే రూముల నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ అక్రమ నిర్మాణాలపై గతంలో ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, ఎఫ్.టి.ఎల్ / బఫర్ జోన్‌లో ఉన్న ఈ నిర్మాణాలను తక్షణమే తొలగించి, ఆ ప్రదేశంలో పార్కు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా, జగద్గిరిగుట్ట పైప్‌లైన్ నుండి వచ్చే 30 ఫీట్ల నాలాను పునరుద్ధరించి, అందమైన ప్రదేశంగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు. చింతల్ కాలనీ ప్రజలతో కలిసి డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ వారంలో చర్యలు తీసుకోకపోతే, హైడ్రా కమిషనర్‌కు డిప్యూటీ కమిషనర్‌పై ఫిర్యాదు చేస్తామని స్థానికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు సదానంద గారు, ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్, మాజీ అధ్యక్షులు పత్తి సతీష్, డివిజన్ అధ్యక్షులు రాజేష్ చారి, జీడిమెట్ల డివిజన్ మాజీ అధ్యక్షులు పులి బలరామ్, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బిజెవైఎం అసెంబ్లీ కో-కన్వీనర్ శ్యామ్, బిజెవైఎం నాయకులు ఈశ్వర్ రెడ్డి, ఆదిత్య, రామ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

**అడుగంటుతున్న భూగర్భ జలాలు**
**వడగళ్ల వానలతో స్వల్ప ఊరట**



**హైదరాబాద్ మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎండల తీవ్రత పెరుగుతుండటంతో... ఉత్తర తెలంగాణ ప్రాంత వాసులు ఎండలకు భయపడుతున్నారు. పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. ఇటీవల పలు ప్రాంతాల్లో వడగళ్ల వానలతో కొంత ఉపశమనం దక్కింది. వడగమరోవైపు ఎండలు మండుతుండడంతో భూగర్భ జలాలు ఆవిరవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గతేడాది సమృద్ధిగా వర్షాలు కురవడం, కాళేశ్వరం జలాలతో మిడ్ మానేరు ప్రాజెక్ట్, అనంతగిరి ప్రాజెక్ట్‌లోకి నీటిని ఎత్తిపోయడం వంటివాటితో జలకళను సంతరించుకున్నాయి. వీటితోపాటు చెరువుల్లోకి నీరు చేరింది. ఎటుచూసినా నీటి సవ్వడితో రైతులు సంబరపడ్డారు. ఈసారి ఏప్రిల్, మేలో తీవ్రం కావాల్సిన ఎండల ప్రతాపం మార్చి ప్రారంభంలోనే మొదలు కావడంతో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. మరోవైపు కరీంనగర్ జిల్లాలోని శ్రీరాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్ట్, అన్నపూర్ణ ప్రాజెక్ట్‌లో కూడా నీటి మట్టం తగ్గింది. చెరువులు, కుంటల్లోనూ నీటి మట్టాలు తగ్గడంతో పాటు జిల్లాలో కొన్ని చోట్ల బోరు బావుల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో కొన్ని చోట్ల రైతులు పంటలు రక్షించుకోవడానికి ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తున్నారు.. ఎండల తీవ్రత పెరగకముందే భూగర్భ జలాలు తగ్గుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలుచోట్ల రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తూ పొలాలను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. మొక్కజొన్న, వరి ఇతర పంటలకు నీరు అందక, ఎండ తీవ్రతకు పంటలు వాడిపోతున్నాయి. ఎండలు ముదిరితే పంటల పరిస్థితి ఎలా ఉంటుందోననే రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలకు నీటి అవసరం పెరుగుతున్న క్రమంలో భూగర్భ జలాలు తగ్గడం అందోళన కలిగిస్తోంది.

# అంగన్‌వాడీలకు వేతనాలు పెంచుతాం

**–అర్ధరాత్రి 12:30 గంటల వరకు కొనసాగిన సభ**



**హైదరాబాద్ మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అంగన్‌వాడీలకు వేతనాలు పెంచుతామని మంత్రి సీతక్క హామీనిచ్చారు. అంగన్‌వాడీ సెంటర్లను అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. 57 రకాల ఆటవస్తువులను ఇచ్చి నర్సరీ స్కూళ్లుగా మార్చామన్నారు. ఖాళీగా ఉన్న14 వేల అంగన్‌వాడీ పోస్టులను త్వరలోనే జిల్లాలవారీగా భర్తీ చేస్తామన్నారు. కలెక్టర్లు నోటిఫికేషన్లు ఇస్తారన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్ కింద అంగన్‌వాడీ సెంటర్లు కట్టించే ప్రయత్నం చేస్తామన్నారు. మహిళల కోసం కాల్‌సెంటర్ సమర్థవంతంగా పనిచేస్తున్నదన్నారు. మహిళలు నేడు ఉపాధి కల్పిస్తున్నారన్నారు. 20 రకాల వ్యాపారాలు గుర్తించామనీ, ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. 21 వేల కోట్లకుపైగా వడ్డీలేని రుణాలిస్తున్నామన్నారు. ప్రమాదబీమాను మహిళా సంఘాల సభ్యులకు వర్తింపజేస్తున్నామని తెలిపారు. ఎమ్ఎస్ఎమ్ఈలను స్థాపన చేశామనీ, శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్‌ను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. 110 కోట్లతో మహిళా శక్తి భవనాలు నిర్మిస్తున్నామనీ, ఇప్పటి నుంచి వారు మీటింగ్‌లు పెట్టుకునేందుకు, వ్యాపారాలు చేసుకునేందుకు ఉపయోగపడతాయని ఆకాంక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలోల బడి బాధ్యతలను మహిళలకు అప్పగించామని తెలిపారు. అన్ని విషయాలకు సమాధానాలు ఇచ్చానని భావిస్తున్నానన్నారు. మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. పింఛన్ల కోసం రూ.14 వేల కేటాయిస్తే పెంచిన పింఛన్లు ఇవ్వడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రూ.2 వేల పింఛన్‌ను రూ.4 వేలకు పెంచే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని అర్థమవుతున్నదన్నారు. మల్టీపర్పస్ ఉద్యోగులకు జీతాలు సరిగా ఇవ్వడం లేదన్నారు. పంచాయతీల్లో డ్రెయినేజీల క్లీన్‌కు కూడా డబ్బులు లేవని సభ దృష్టికి తీసుకొచ్చారు.

# మేడ్చల్ లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం




**మేడ్చల్, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మరియు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా సన్నాహక సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని, కార్యక్రమానికి మద్దతు తెలిపారు. కార్యక్రమ కో ఆర్డినేటర్లు ఫహీమ్, బండ్రు శోభారాణి, ఉజ్మ శాకిర్, మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేశ్, రాష్ట్ర అధికార ప్రతినిధి నర్సారెడ్డి భూపతి రెడ్డి, సత్యం శ్రీరంగం, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో క్రికెట్ ఫైనల్

**– విజేతలకు బహుమతులు అందచేసిన పన్నారెడ్డి**



**కుత్బుల్లాపూర్, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లిలో హరిహర ప్రాజెక్టు సౌజన్యంతో నిర్వహించిన ఇంటర్ కమ్యూనిటీ క్రికెట్ టోర్నమెంట్ సెషన్ 2 గ్రాండ్ ఫైనల్ ఘనంగా ముగిసింది. ఈ క్రికెట్ పోటీల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకుడు సొంటిరెడ్డి పున్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ, నేటి ఆధునిక కాలంలో మానవుడు మానసిక ఒత్తిడికి గురవుతున్నాడని, అనారోగ్య సమస్యలు అధికమవుతున్నాయని పేర్కొన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో క్రీడల ప్రాధాన్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం ఒక గంట సేపు క్రీడల్లో పాల్గొంటే శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని చెప్పారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని విజేతలను అభినందించారు. నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విజేతలకు అభినందనలు తెలియజేశారు.

# ఈ నెల 29న కవి సమ్మేళనం విజయవంతం చేద్దాం.



**షాద్ నగర్, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్ నగర్ గ్రేడ్ 1 గ్రంథాలయం – చైర్మన్ కొప్పుల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో.. విశ్వ వాసు నామ ఉగాది పండుగ పురస్కరించుకొని షాద్ నగర్ గ్రేడ్ 1 గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో 29- మార్చి - 2025 రోజు ఉదయం11 గంటల నుండి కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని సోమవారం గ్రంథాలయ భవన కార్యాలయంలో గ్రంథాలయ శాఖ కమిటీ సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ మరియు గ్రంథాలయ జిల్లా చైర్మన్ గారు తదితర ముఖ్య నాయకులు కవి సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 29 తేదీ రోజు కవి సమ్మేళనం మరియు ఉగాది పచ్చడి, కార్యక్రమం మరియు ముఖ్య అతిథులకు సత్కారాలు, మరియు కవి సమ్మేళనంలో నగదు బహుమతులు, ప్రశంస పత్రాలు, అందజేస్తామని చైర్మన్ కొప్పుల మధుసూదన్ రెడ్డి సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నక్క బాలరాజు యాదవ్, సి విరేష్ కుమార్, జనరల్ సెక్రెటరీ క్యాసెట్టి శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ జూపల్లి చంద్రశేఖర్ సింగపాకా అనిల్ కుమార్, ఆర్గనైజర్ మరియు మీడియా సెక్రెటరీ అల్వాల దర్శన్ గౌడ్, ట్రెజరర్ నీళ్ల రవీందర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ చంద్రశేఖర అప్ప , డైరెక్టర్లు... రేఖల శ్రీకాంత్, అక్రమ్, ఫయాజ్, కాట్న రాజేష్ ,తూం కృష్ణారెడ్డి, చీపిరి శివరాంలు యాదవ్, ఆలోన్ పల్లి రాజు గౌడ్ ,కే రవి నాయక్, జుట్టు అనిల్ కుమార్, ఏ. అనిల్ కుమార్ యాదవ్, సమావేశంలో పాల్గొని ఉగాది కవి సమ్మేళనం విజయవంతం చేద్దామని ఏకగ్రీవంగా తీర్మానించారు.